## ⁘ ధనుర్మాసోత్సవమ్ ⁘ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ⁘

⁘ రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 04.01.2022 ⁘

⁘ సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ⁘

⁘ గానం : డా॥ కొమాండూరి వేంకట కృష్ణ, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల. ⁘

**01.** పల్లవి :

జాలము సేయనేల శౌరి మేల్కొనుమా । శ్రీరమా నాథా ।
మేలు లెన్నియొ జేసి సురలకు మెండుగ అభయమ్ము లిచ్చుచు ।
తాలిమితో శిష్టుల బ్రోచెడు దైత్యారీ లేవవయ్యా ॥

॥ జాలము ॥

**02.** చరణం :

ఆశ్రయించిన వారి శత్రుల నంతమొందగ జేయు ।
విమల ఆర్జవము గలవాడ లెమ్మా అతి రయమ్మునను ।
మా శ్రమంబును బాపుమా మాధవా కరుణింపుమా నీ ।
వే శ్రమంబును బాపకున్నను ఎవరు మాకిక దిక్కు తెలుపుమ ॥

॥ జాలము ॥

**03.** చరణం :

హేమ కలశము బోలు స్థనములు ఎఱ్ఱనౌ అధరంబు గలిగి ।
రమ్యతను మధ్యంబుతోడను రంజిల్లెడు నప్పిన్న దేవీ ।
రామ పెరియ పిరాట్టితో సరి రాణివై హరి ముగ్ధ చేసితి ।
వో మనోహర కీర్తిశాలిని వైభవమ్ముగ లేచి రమ్మా ॥

॥ జాలము ॥

**04.** చరణం :

ఆలవట్టము దర్పణంబులు చాలని తరములైన వస్తువు ।
లోలి మాకును ఇచ్చుటకునై నీ మనోహరునీ ।
ఆలసింపక పంపి మాకు అందరికి మంగళ స్నానము ।
చాల కృప చేయించుమా సఖియ నీవును వేగరమ్మా ॥

॥ జాలము ॥

- - -